# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది. 23-03-2007 శుక్రవారము ఉదయం గం.10.30 ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 15-03-2007. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

**1/570-** ది.05-02-07 సోమవారము ఉదయం గం.10.30 ని॥లకు మరియు ది.08-02-07 గురువారము ఉదయం గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ మరియు ది.24-02-2007 శనివారం మధ్యాహ్నం గం.2.30 ని॥లకు జరిగిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/571-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/572- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ వ్యాపార మరియు ఇతర కార్యకలాపాల నిర్వహణకై సెక్షన్లు 516, 521, 539 మరియు 623 ప్రకారము లైసెన్సు పొందవలసియున్నది. సదరు లైసెన్సుల మంజూర్కై సెక్షన్ 622 (2) ప్రకారము లైసెన్సు ఫీజులను కమీషనరు గారిచే నిర్ణయించబడి కౌన్సిలు వారి అనుమతి పొందవలసియున్నది. ప్రస్తుతము అమలులోవున్న డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ది.1-04-2004 నుండి అమలగునట్లుగా తీర్మానము నెం.384, ది.24-02-2004 ద్వారా ఆమోదము పొందియున్నది. సదరు రేట్లను నిర్ణయించి మూడు సంవత్సరముల కాలము అయినందున వాటిని మరలా రివైజ్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. అందువలన ది.1-04-2007 నుండి మూడు సంవత్సరములపాటు అమలులో ఉండునట్లుగా అనగా ది.31-03-2010 వరకు ఇందుతో జతపరచిన రేట్ల ప్రకారము 50 శాతము పెంపుదల సూచిస్తూ కొన్ని (30) ట్రేడ్‌ల వృత్తులపై ఏ విధమైన పెంపుదల లేకుండా ప్రతిపాదించుచూ ఆమోదము కొర్కై ఉంచబడిన ఆఫీసు వారి సూచన చదవడమైనది. (Rc.F3-57351/2005)
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.567, తేది: 08-02-2007 నందు వాయిదా వేయడమైనది).

**4/573-** కౌన్సిల్ వారి తీర్మానము నెం.244, ది.8-11-2002లో వస్త్రలత షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు లీజుదారులు గ్రౌండ్ ఫ్లోర్‌లో ముందు భాగము మరియు మొదటి అంతస్తులో కొంత మంది షాపు లీజుదారులు షాపులకు వెనుక భాగమును తమ షాపులకు కలుపుకొని షాపులుగా గత కొన్ని సంవత్సరములుగా వినియోగించుకొను చున్నందున, షాపు లీజుదారులు వారి స్వాధీనములోనికి తీసుకొన్న స్థలమునకు వారు చెల్లించుచున్న అదే అద్దెను ప్రపోర్షనేట్‌గా నెలసరి అద్దెను నిర్ణయించి షాపు లీజుదారులకు ఏ విధమైన నష్టము లేకుండా షాపు లీజుదారుల వద్ద నుండి ప్రపోర్షనేట్ అద్దెను వసూలు చేసి షాపు లీజుదారులు స్వాధీనము చేసుకొన్న స్థలమునకు అద్దెదారులుగా చట్టబద్దత కల్పించవలసినదిగా వున్న ప్రతిపాదనను ఆమోదించినారనియూ,

సదరు తీర్మానము ప్రకారము వస్త్రలత షాపింగ్ కాంప్లెక్స్‌లోని వరండాలు కలుపుకొన్న వారికి ఈ ఆఫీసు నోటీస్ నెం.ఆర్.సి.ఎ1-23746/93, ది.26-10-2002లో అద్దె చెల్లించవలసినదిగా కోరిన పిదప సదరు లీజుదారుల తరపున ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, వస్త్రలత వారు వరండాల అద్దె విధింపుపై (1) ఓ.ఎస్.నెం.3417/02, (2) ఓ.ఎస్.నెం.3519/02 రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, విజయవాడ కోర్టు నందు ఫైలు చేసియున్నారు.

సదరు కోర్టు కేసులు ఇంకనూ పెండింగ్‌లో వున్నందున మరియు రావలసిన వరండాల అద్దె బకాయిలు రానందుననూ ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, వస్త్రలత వారితో ది.2-1-2006న వరండాల అద్దె నిర్ణయం మరియు కోర్టు కేసులు వాపసు తీసుకొనుటకు సంప్రదింపులు జరుపబడినవి. దరిమిలా సదరు అసోసియేషన్ వారి లేఖ ది.21-1-2006లో ఈ క్రింది షరతులతో కోర్టు కేసు వాపసు తీసుకొనుటకు తమ అంగీకారము తెలిపినారనియూ,

షరతులు :

1) లీజుదారులు స్వాధీనము చేసుకున్న స్థలమునకు నిర్ణయించిన అద్దెపై 60% మాత్రమే నగరపాలక సంస్థ వారు వసూలు చేయవలెననియు,

2) వసూలు చేయవలసిన 60% వరండా అద్దెను ది.1-10-02 నుండి 30-4-06 వరకు 6 వాయిదాలలో చెల్లించుటకున్నూ తదుపరి కాలమునకు కూడా అలాగే కొనసాగించవలెననియు

3) సదరు షాపుల లీజు కాలము ముగిసిన తదుపరి మరుసటి తేది నుండి అద్దెతోపాటు వరండా అద్దెను కూడా 33 1/3 % అద్దె పెంచు విధముగాను,

ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, వస్త్రలత వారు తెలియజేసిన విధముగా 60% వరండాల అద్దెను ది.1-10-02 నుండి ది.30-4-06 వరకు 6 వాయిదాలలో రూ.28,84,953/-లు చెల్లించినారనియూ మరియు తదుపరి ది.1-5-06 నుండి అదే విధముగా చెల్లించుటకు సంసిద్ధతను తెలియజేసిరనియూ మరియు సదరు కోర్టు కేసులను వాపసు తీసుకొనుచూ కాంప్రమైజ్ పిటీషన్ ఆఫీసుకు అందజేసియున్నారన్న విషయమును కౌన్సిల్ వారికి సమాచారము నిమిత్తము వుంచడమైనది. (ఆర్.సి.ఎ4-1945/93).

5/574- రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆయుర్వేదిక్) అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌ఛార్జి, విజయవాడ వారు తమ లేఖ నెం.2-2/87 - ఆర్.ఆర్.ఐ./అడ్మినిస్ట్రేషన్ - యన్.పి./524, ది.25-9-06న గల తమ లేఖ నందు రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ భవనమును నిర్మించుటకుగాను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు 3 నుండి 5 కోట్ల రూపాయలను మంజూరు చేసినారనియూ మరియు సదరు నిర్మాణము చేయవలెననిన కనీసము 1/2 ఎకరము స్థలము ఉచితముగా కలిగియుండవలెననియూ తెలిపినారు. మరియు సదరు ఆయుర్వేదిక్ హాస్పిటల్ ద్వారా పైలేరియా, బ్రోంకైల్ ఆస్మా మరియు రొమటైడ్ ఆర్థరైటిస్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులకు గాను ట్రీట్‌మెంట్ యివ్వబడుచున్నదనియూ, యితర రాష్ట్రముల వారు ఆయుర్వేదిక హాస్పిటల్‌కు గాను మంచి వసతులు కలిగియున్నారనియూ, కానీ మన రాష్ట్రములో విజయవాడలో మాత్రమే ఈ ఒక్క ఆయుర్వేదిక్ హాస్పిటల్‌ను కలిగియున్నామని తెలిపియున్నారు.

ఈ విషయములో విజయవాడ నందలి రాజీవ్ నగర్‌లో గల మెటర్నిటీ హాస్పిటల్ ఎదురుగా గల స్థలములో 1/2 ఎకరం స్థలము సదరు రీజనల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ (ఆయుర్వేదిక్) వారికి అనుకూలముగా ఉంచునని తెలియపరచుచూ సదరు ఇన్‌స్టిట్యూట్‌ను 3 నెలలలో నిర్మాణము చేయు షరతుపై 50 సెంట్ల స్థలమును ప్రభుత్వ అనుమతికి లోబడి ఉచితముగా కేటాయింపు చేయు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-1567/2006).

6/575- సెక్రటరీ, ఎన్.టి.ఆర్. కాలనీ వెల్ఫేర్ కమిటీ, విజయవాడ వారు ది.20-2-2007న గల అర్జీ నందు ఎల్.పి. నెం.66/79 నందు గల ఓపెన్ స్పేస్ నందు లైబ్రరీ భవన నిర్మాణము మరియు పిల్లల ఆట పరికరములను ఏర్పాటు చేసుకొని ఉపయోగించుకొనుటకు అనుమతి మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గవర్నమెంటు వారు జి.ఓ.యం.యస్.నెం.72 యం.ఏ., ది.20-02-2002న గల ఉత్తర్వులలో లే-అవుట్లలో గల రిజర్వుడ్ ఓపెన్ స్థలములను పార్కులకు, ప్లే గ్రౌండ్స్, కమ్యూనిటీ స్ట్రక్చర్స్, అర్బన్ ఫారెస్ట్రీ మరియు ఆ విధమైన ఏకో కన్జర్వేషన్ ప్రోగ్రామ్‌లకు తప్ప యితరములకు ఉపయోగించకూడదని ఆదేశములు జారీ చేసియున్నారు.

ఎల్.పి. నెం.66/79 మరియు 298/80లలో గల మొత్తము 1742 చ.గ.ల ఖాళీ స్థలములో ఇది వరలో 470 చ.గ.లను కౌన్సిల్ తీర్మానము నెం.124, ది.20-10-97 ప్రకారము వేముల శ్యామలాదేవి రోడ్డు వెడల్పు చేయు సందర్భములో స్థలము కోల్పోయిన వారికి యిచ్చినారు. మరియు మిగిలిన స్థలమును ఏ.పి.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి భవనమును నిర్మించుకొనుటకు మార్కెట్ రేటుపై కేటాయించగా

సదరు స్థలము భవనము నిర్మించుకొనుటకు అనువుగా లేదని తెలుపుచూ మరియొక స్థలమును కోరియున్నారు. ప్రస్తుము ఈ స్థలము కార్పోరేషన్ ఆధీనములో ఉండి ప్రహరీ గోడ నిర్మింపబడియున్నది.

ఎన్.టి.ఆర్. కాలనీ వెల్ఫేర్ కమిటీ, విజయవాడ వారికి ఎల్.పి. నెం.**66/79** మరియు **298/80**లలో మిగిలిన **1272** చ.గ. స్థలములో లైబ్రరీ రూమ్‌ను నిర్మించుకొనుటకు మరియు పిల్లల ఆట పరికరములతో పార్కును ఏర్పాటు చేయుటకు గవర్నమెంటు వారి ఉత్తర్వులలో పేర్కొన్న కమ్యూనిటీ స్ట్రక్చర్స్ మరియు పార్కుల క్రిందకు వస్తుంది, కనుక వారికి ఈ క్రింద నియమ నిబంధనలకు లోబడి యిచ్చుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

**1)** నగరపాలక సంస్థ సదరు భవన నిర్మాణము మరియు పార్కుకు కేటాయించిన స్థలముపైన, ప్రతిపాదిత కట్టడములపైన మరియు పార్కులో గల అన్ని వస్తువులపై పూర్తి హక్కులు కలిగియుండును.
**2)** సదరు స్థలమును గానీ, కట్టడమును గానీ ఎవరికీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు లీజుకు యివ్వరాదు.
**3)** సదరు లైబ్రరీ గది మరియు పార్కులను నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగము వారి పర్యవేక్షణలో నిర్మించవలయును.
**4)** సదరు నిర్వహణ మరియు అభివృద్ధి కమిటీ నందు గౌ॥ మేయరు, కమీషనరు మరియు వార్డు కార్పొరేటర్ గార్లు మెంబర్లుగా ఉండవలయును.
**5)** ప్రతి సంవత్సరము ఆడిట్ కాబడిన అక్కౌంట్స్‌లను నగరపాలక సంస్థకు సమర్పించవలెను.
**6)** లే-అవుట్ రిజర్వు స్థలము నందు పర్యావరణ పరిరక్షణ నిమిత్తము ప్రతిపాదిత సామాజిక నిర్మాణమునకు చుట్టూ మరియూ మిగిలిన ఓపెన్ స్పేస్ నందు అసోసియేషన్ వారు మొక్కలు పెంచవలయును.
**7)** పై అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ సదరు స్థలముపై గానీ, నిర్మాణముపై గానీ మరియు పార్కుపై గానీ ఎన్.టి.ఆర్. కాలనీ వెల్ఫేర్ కమిటీ వార్కి ఏ విధమైన యాజమాన్యపు హక్కులు సంక్రమించవు.

**(ఆర్.సి.జి7-20427/07).**

**7/576-** శ్రీ మల్లాది విష్ణు, ఛైర్మన్, వి.జి.టి.యం. యు.డి.ఏ. వారు దివంగత శ్రీ రాజీవ్ గాంధీ, మాజీ ప్రధాన మంత్రి గారి కాంస్య విగ్రహమును అజిత్ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, హైమాస్ట్ లైటు వద్ద ఏర్పాటు చేయుటకు అనుమతి కోరుచూ అర్జీని దాఖలు చేసియున్నారు.

గవర్నమెంటు వారి జి.ఓ. నెం.**55**, తేది: **8-4-03** ప్రకారము ఆర్.అండ్ బి. రోడ్లపై విగ్రహములను ప్రతిష్ఠించుటకు తెల్పిన గైడ్ లైన్స్‌లలో స్థానిక సంస్థలు, పోలీస్ డిపార్టుమెంటు, ఆర్.అండ్ బి డిపార్టుమెంట్ మరియు ట్రాన్స్‌కో వార్ల నిరంభ్యంతర ధృవీకరణ సర్టిఫికెట్‌లతో గవర్నమెంట్ వారి అనుమతితో ఏర్పాటు చేయవలసివున్నది. మరియు కౌన్సిల్ వారి తీర్మానము నెం.**241**, ది.**23-9-04** నందు రాజీవ్ గాంధీ విగ్రహమును కనకదుర్గమ్మ వారధి ట్రాఫిక్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేయుటకు ఆమోదించియున్నారు. ప్రస్తుతము సదరు స్థలము కనకదుర్గమ్మ వారధి నుండి అజిత్ సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి, హైమాస్ట్ లైట్ల వద్దకు మార్పు చేయుమని కోరినారు. ప్రస్తుతము ఆర్.అండ్ బి. డిపార్టుమెంట్ వారు మరియు పోలీస్ డిపార్టుమెంట్ వారు నిరభ్యంతర సర్టిఫికెట్ యిచ్చియున్నారు.

కనుక అజిత్‌సింగ్ నగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి హైమాస్టు లైట్ల వద్ద (లేటు) శ్రీ రాజీవ్ గాంధీ, మాజీ ప్రధాన మంత్రి కాంస్య విగ్రహ ప్రతిష్టకు అనుమతి మంజూరు చేయు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. **(ఆర్.సి.జి7-10644/07).**

**8/577-** గౌ॥ కార్పోరేటర్ శ్రీమతి డి.వెంకట మహాలక్ష్మి (**41**వ వార్డు) గారు దళిత క్రైస్తవ కల్చరల్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, బాప్టిస్ట్‌పాలెం, పెజ్జోనిపేట, విజయవాడ వారి తరపున శ్రీ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహము ప్రతిష్ఠాపనకు ఈ క్రింది తెలియజేసిన ఏదైనా ఒక స్థలములో అనుమతి కోరుచూ మునిసిపల్ కమీషనర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి దాఖలు చేసుకొన్న దరఖాస్తు చదవడమైనది.

<u>ప్రతిపాదిత స్థలము</u> :-

**1.** పప్పుల మిల్లు సెంటర్‌లోని క్రీస్తు దేవాలయము గోడ ప్రక్కన
**2.** తమిళ పాఠశాల గోడ ప్రక్కన గల ఖాళీ స్థలము
**3.** సి.కె.రెడ్డి రోడ్డులో గల బాప్టిస్ట్ చర్చి ఎదురుగా గల బస్ స్టాపు ప్రక్కన.
**4.** జవహర్ వంతెన చివర జి.యస్.రాజు రోడ్డు, జింఖానా రోటరీ క్లబ్ ఎదురుగా వున్న డివైడర్ చివర.

అందుపై సదరు దరఖాస్తులను పరిశీలించి ప్రతిపాదిత పై మూడు స్థలములు సి.కె.రెడ్డి రోడ్డు మార్జిను లోనివి అనియూ, ఈ రోడ్డు అంచు వరకూ బి.టి. ఫార్మేషన్ ఉండుట వలన సామాన్య ప్రజలు నడుచుటకు మరియు వాహనములు రాక పోకలకు యిబ్బంది కలుగుననియూ మరియు **4**వ ప్రతిపాదిత స్థలము జింఖానా రోటరీ క్లబ్ సెంటర్, జి.యస్.రాజు రోడ్డులో గల సెంట్రల్ ఐల్యాండ్‌లో నగరపాలక సంస్థ వారు గ్రీనరీ అభివృద్ధి చేసియున్నందున మరియు ఈ ప్రదేశము రద్దీగా వుండు నాలుగు రోడ్ల కూడలి అయివున్నందున సదరు ప్రతిపాదన ట్రాఫిక్‌కు ఆటంకము కలుగుటకు అవకాశము యున్నదని తెలిపిన నోటు చదవడమైనది.

ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.**55**, ది.**8-4-03** నాటి ఉత్తర్వులు ప్రకారము ట్రాఫిక్ రద్దీ కూడలిలో, మెయిన్ రోడ్లపై విగ్రహ ప్రతిష్ఠాపన చేయరాదనియూ, అట్లు అవసరము యున్నచో పోలీస్ డిపార్టు మెంట్, ఉడా, ట్రాన్స్‌కో వారి వద్ద నుండి నిరభ్యంతర ధృవీకరణ సర్టిఫికెట్లను సమర్పించిన తదుపరి కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వము వారి అనుమతి పొంది ప్రతిష్ఠాపన చేయవలసియున్నదని తెలియజేయుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. **(ఆర్.సి.జి7-20493/2007).**

**9/578-** కౌన్సిల్ వారి తీర్మానము నెం.**490**, తేది: **6-1-2007** నందు ''నగరములో వివిధ ప్రభుత్వ శాఖలు నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాల్లో అనేక సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పేదలకు అదే ప్రదేశాలలో పక్కా గృహ నిర్మాణం చేపట్టవలసినది''గా శ్రీ చిగురుపాటి బాబూరావు, సి.పి.ఐ.(యం) ఫ్లోర్ లీడర్ గారు చేసిన ప్రతిపాదనపై ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

ఈ విషయమై తెలియచేయునది ఏమనగా, ఆక్రమణదారులు అనేక సంవత్సరములుగా నివసించుచున్న ప్రభుత్వ మరియు నగరపాలక సంస్థకు చెందిన భూములలో అభ్యంతరకరమైనవి, ప్రభుత్వ అవసరాలకు అనువైనవి మరియు నిర్మాణములకు అనువు కానివి తప్ప మిగిలిన భూములలో ఆక్రమణదారులకు అనేక సంవత్సరముల నుండి గృహ నిర్మాణము చేపట్టుట గాని పట్టాలు యిచ్చుట గాని నిరంతర ప్రక్రియగా సాగుచున్నది. అయితే అభ్యంతరకర ప్రదేశములలో మరియు ప్రభుత్వ అవసరములకు అనువైన ప్రదేశములలో మరియు పక్కా గృహ నిర్మాణం చేపట్టుటకు వీలుకాని ప్రదేశములలో శాశ్వత గృహములు ఆక్రమణదారులకు చేపట్టుట, ప్రభుత్వ నగరపాలక సంస్థలకుగాని ఆక్రమణదారులకు గాని శ్రేయస్కరము కాదు. **(ఆర్.సి.జి2-64634/06).**

**10/579-** గౌరవ **28**వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ పత్తి నాగేశ్వర రావు గారి ప్రతిపాదనపై కౌన్సిల్ రిజల్యూషన్ నెం.**556**, ది.**8-2-2007** నందు ఆఫీసు రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.

**28**వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీ పత్తి నాగేశ్వర రావు గారు క్రాంబే రోడ్డు నుండి ఆర్.టి.సి. వర్కు షాపు రోడ్డుకు మధ్యలో **7** కాలనీలు ఉన్నవనియూ క్రాంబే రోడ్డునకు ఆ **7** కాలనీలను కలుపుతూ రహదార్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చట్ట ప్రకారము సేకరించుటకు తగు చర్యలు తీసుకొనవలసి నదిగా కోరినారు.

ఈ విషయమై తెలియజేయునది ఏమనగా క్రాంబే రోడ్డు మరియు ఆర్.టి.సి. వర్కు షాపు రోడ్డును కలుపుచూ శివాలయం జంక్షన్ దాటిన తరువాత బైపాస్ రోడ్డు వరకూ ఏ విధమైన మాస్టర్ ప్లాన్ రోడ్డు ప్రతిపాదించబడలేదు. గౌరవ కార్పొరేటర్ గారు పై నుదహరించిన రహదార్ల నిర్మాణమునకు స్థల సేకరణ అధిక ఖర్చుతో ముడిపడియున్నందు వలన ప్రజల సౌకర్యార్థం కాలనీలలో భూమి మీద ప్రస్తుతము ఉన్న రోడ్లకు అవసరమునుబట్టి క్రాంబే రోడ్డును అనుసంధానం చేయుటకు ప్రైయివేట్ వ్యక్తులు వారి స్థలముల అభివృద్ధికి దరఖాస్తులు చేసినపుడు ప్రైయివేటు యజమానుల నుండి స్థలము తీసుకొని క్రాంబే రోడ్డునకు అనుసంధానము చేయుటకు తగిన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. **(ఆర్.సి.జి1-70854/06).**

**11/580-** శ్రీమతి ఎన్.డి.వి.పి. పుష్పలీల, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎమ్., ఎ.ఎమ్.టి.ఎమ్.సి., ఎలిమెంటరీ స్కూలు వారు ది.**6-8-2006**న తాను లంగ్ క్యాన్సర్‌తో బాధపడుచున్నాననియు దాని వలన సాధారణ విధులను నిర్వహించుట గత మూడు నెలల నుండి ఇబ్బందికరముగా మారినదనియు, కావున తనను ది.**1-7-2006** నుండి **30-9-2006** వరకు గల **90** రోజుల కాల వ్యవధిలో స్వచ్ఛంధ ఉద్యోగ విరమణ ఇప్పించవలసినదిగా కోరుతూ అర్జీ దాఖలు చేసినారు.

శ్రీమతి ఎన్.డి.వి.పి. పుష్పలీల, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎమ్., వారు సమర్పించిన అర్జీపై పునరాలోచించుకొని 15 రోజులలోగా సమాధానము ఇవ్వవలసినదిగా ఆర్.సి.కె1-40582/2006, తేది: 18-7-2006న నోటీసు ద్వారా అర్జీదారుని కోరగా, ది.7-9-2006 గల అర్జీలో శ్రీమతి ఎన్.డి.వి.పి. పుష్పలీల, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎమ్., వారు తన ఐచ్చిక పదవీ విరమణ విషయమై పునరాలోచించుకొని ఐచ్చిక పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకొని ది.30-9-2006న ఐచ్చిక పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకొనినాననియు కావున అనుమతించవలసినదిగా కోరినారు.

శ్రీమతి ఎన్.డి.వి.పి. పుష్పలీల, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎమ్., వారి అభ్యర్థన మేరకు శ్రీమతిఎన్.డి.వి.పి. పుష్పలీల, ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎమ్., వార్ని ది.30-9-2006 సాయంత్రము నుండి స్వచ్చంధ పదవీ విరమణ చేయడమైనది. కావున కమీషనరు గారు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి తీసుకున్న ఆఫీసు చర్యను ఆమోదించ వలసినదిగా కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె1-40572/2006).

12/581- శ్రీమతి ఆర్.రాజ్యలక్ష్మి, యస్.జి.టి., యస్.కె.ఆర్. యం.సి. ఎలిమెంటరీ స్కూలు, సూర్యారావు పేట వ్యక్తిగత కారణములరీత్యా ఉద్యోగ బాధ్యత నిర్వహించలేకపోవుచున్నాననియు కావున తనకు ది.30-11-2006 నుండి స్వచ్చంద పదవీ విరమణ ఇప్పించవలసినదిగా కోరుచూ అర్జీ దాఖలు చేసినారు.

శ్రీమతి ఆర్.రాజ్యలక్ష్మి, యస్.జి.టి., యస్.కె.ఆర్. యం.సి. ఎలిమెంటరీ స్కూలు వారు సమర్పించిన అర్జీపై పునరాలోచించుకొని 15 రోజులలోగా సమాధానము ఇవ్వవలసినదిగా ఆర్.సి.కె1-52647/06, తేది: 11-9-2006న గల నోటీసు ద్వారా అర్జీదారుని కోరగా ది.13-10-06 గల అర్జీలో శ్రీమతి ఆర్.రాజ్యలక్ష్మి, యస్.జి.టి., యస్.కె.ఆర్. యం.సి. ఎలిమెంటరీ స్కూలు వారు తన ఐచ్చిక పదవీ విరమణ విషయమై పునరాలోచించుకొని ఐచ్చిక పదవీ విరమణ చేయుటకు నిర్ణయించుకొని నాననియు, కావున అనుమతించవలసినదిగా కోరినారు.

శ్రీమతి ఆర్.రాజ్యలక్ష్మి, యస్.జి.టి., యస్.కె.ఆర్. యం.సి. ఎలిమెంటరీ స్కూలు వారి అభ్యర్థన కొరకు శ్రీమతి ఆర్.రాజ్యలక్ష్మి, యస్.జి.టి., యస్.కె.ఆర్. యం.సి.ఎలిమెంటరీ స్కూలు వార్ని ది.30-11-2006 సాయంత్రము నుండి స్వచ్చంధ పదవీ విరమణ చేయటమైనది. కావున కమీషనర్ గారు కౌన్సిల్ వారి అనుమతికి లోబడి తీసుకున్న ఆఫీసు చర్యను ఆమోదించవలసిందిగా కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె2-52647/06).

13/582- ది.6-12-2000 తేది జి.ఓ.యం.యస్. నెం.187 గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులలో జారీ చేయబడిన లా ఆఫీసర్స్ (అపాయింట్‌మెంట్ అండ్ కండీషన్స్ ఆఫ్ సర్వీస్) ఇన్‌స్ట్రక్షన్స్‌ను చదవడమైనది.

పై జి.ఓ.లోని ఇన్‌స్ట్రక్షన్ నెం.3లోని 1వ మరియు 2(బి) సబ్-ఇన్‌స్ట్రక్షన్‌లను సవరించుచూ మరియు 2 (ఎ) సబ్-ఇన్‌స్ట్రక్షన్‌ను తొలగిస్తూ జారీ చేసిన జి.ఓ.(ఆర్.టి.)నెం.168, లా(ఎల్-1), తేది:24-1-2007ను చదువుతూ సదరు జి.ఓ.ను కౌన్సిల్ వారి సమాచారము నిమిత్తము ఉంచడమైనది. (ఆర్.సి.ఎల్.3-35684/93).

14/583- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ఒన్‌మ్యాన్ కమిటీ సిఫార్సుల మేరకు టైపిస్టులు మరియు స్టెనో గ్రాఫర్లకు స్పెషల్ 'పే' ను పెంపుదల చేయుచూ జి.ఓ. యం.యస్.నెం.198, ఫైనాన్స్ (టిఎ) డిపార్టుమెంటు, ది.6-7-06 నందు ఉత్తర్వులు జారీ చేసినారు.

పైన పేర్కొనిన జి.ఓ. నందు టైపిస్టులకు మరియు స్టెనో గ్రాఫర్లకు స్పెషల్ 'పే' ను

1) టైపిస్టులకు రూ.160/-ల నుండి రూ.180/-లకు
   (టైపులో ఇంగ్లీషు మరియు తెలుగు హైయ్యర్ గ్రేడ్)
2) స్టెనో గ్రాఫర్లకు రూ.160 + 65 ల నుండి రూ.180 + 80లకు (టైపులో ఇంగ్లీషు మరియు తెలుగు హైయ్యర్ మరియు ఇంగ్లీషు షార్ట్ హ్యాండ్ లోయర్ గ్రేడ్)
3) స్టెనోగ్రాఫర్లకు రూ.160+100ల నుండి రూ.180 + 120/-లకు (టైపులో ఇంగ్లీషు మరియు తెలుగు హైయ్యర్ మరియు ఇంగ్లీషు షార్ట్ హ్యాండ్ హైయ్యర్ గ్రేడ్)

కావున ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తము మరియు సదరు జి.ఓ.నందు ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోనికి వచ్చునట్లుగా జారీ చేసినందున, సదరు జి.ఓ. ది.6-7-06 నుండి అమలు చేయుటకుగాను ఆఫీసు వారు కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు నోటును చదవటమైనది. (ఆర్.సి.సి.24-12326/2007).

15/584– ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.(పి)నెం.19, ది.2-2-2007లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 14.130% నుండి 18.840%, ది.1-7-2006 నుండి పెంచుతూ, ది.1-7-2006 నుండి 31-1-2007 వరకు బకాయిలు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.1-2-2007 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తముగా కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది. (ఆర్.సి.సి1-11643/05).

16/585–గవర్నమెంట్ వారి ఉత్తర్వులు జి.ఓ.(పి) నెం.38 ఫైనాన్స్ (పెన్షన్-1) డిపార్టుమెంట్, ది.23-2-2007 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 14.130% నుండి 18.840% వరకు పెంచుతూ, అరియర్స్ ది.1-7-2006 నుండి 31-1-2007 వరకు ఫిబ్రవరి నెల ఫించన్‌తోపాటు మార్చిలో చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.38, ది.23-2-2007ను విజయవాడ నగరపాలక సంస్థలోని పింఛన్‌దార్లకు వర్తింపచేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి11-16603/2006).

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

17/586–నగరపాలక సంస్థ పరిధిలో యిస్తున్న వృద్ధాప్య పింఛన్లు 'ఐరిష్' తీయించగా బయటపడిన 'బినామీ' సంఖ్యను పరిగణనలోనికి తీసుకొని ఆ సంఖ్య కనుగుణంగా పింఛన్లు కొత్తగా మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవలసినదిగానూ మరియు కొత్తగా శాంక్షన్ చేసే పింఛన్ల సంఖ్యను పెంచి వేగవంతం చేయాల్సిందిగానూ ప్రతిపాదించడమైనది.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

18/587– స్థానిక 44వ డివిజన్ నందు గల గులాబీ తోట, పున్నయ్య కాలనీల ప్రజలు గతంలోనే శ్రీ లక్ష్మీ దుర్గా కో-ఆపరేటివ్ సొసైటీగా వున్న భూములను సదరు సొసైటీల ద్వారా అప్పటి ప్రజలు కొనుగోలుచేసి ఇళ్ళు నిర్మించుకొనుటకు వీలుగా ప్లాటులు విభజించుకొని సొసైటీ మెంబర్లుగా ఏర్పడి నివేశన స్థలాలుగా కేటాయించుకొనడం జరిగినది. సదరు కేటాయింపబడిన స్థలాలలో 20 సం.ములకు పైబడి ఎవరి స్తోమతకు తగ్గ వారు ఇళ్ళు నిర్మించుకొని నివాసం వుంటున్నారు. ఆనాటి నుండి కార్పొరేషన్‌కు చెల్లించవలసిన అన్ని పన్నులను చెల్లించుచున్నారు. సదరు ప్రాంతములో ఇటీవల కాలములో రాష్ట్ర ప్రభుత్వము కొన్ని సంవత్సరములుగా సీలింగ్ భూములలో నివాసం వుంటున్న వారి పేర్లతో రిజిస్ట్రేషన్ చేసి క్రమబద్ధీకరించడం జరిగినది. వారందరికీ చట్టపరంగా ఆయా స్థలాలపై హక్కు కల్పించడం జరిగినది. సదరు వ్యక్తిగత గృహాల నిర్మాణాలను క్రమబద్ధీకరించుటకు తగు చర్యలు తీసుకోవాలని, స్లమ్ ఏరియాగా వున్న ప్రాంతాన్ని అభివృద్ధి పరచుటకు దోహదపడుతుందని తద్వారా కార్పొరేషన్‌కు ఆదాయం సమకూరుతుంది. కావున తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది. (27-10-2005 సమావేశములో ఈ తరహా ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించియున్నది).

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

19/588– కేంద్ర ప్రభుత్వముచే రూపొందించబడిన పథకం జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం.కు సంబంధించి పేర్కొనబడిన షరతులను అంశాల వారీగా వివరణకుగాను చర్చించేందుకు కౌన్సిల్ ముందుంచవల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

20/589–నగరపాలక సంస్థ ఉద్యోగ, ఉపాధ్యాయ తదితర సిబ్బందికి కేటాయించిన ఇళ్ళ స్థలాల ప్లాట్లు రిజిస్ట్రేషన్‌కు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

21/590–రానున్న వేసవిని గమనంలో వుంచుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా, స్లమ్ ఏరియాలలో మంచినీటి సమస్య నివారణకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**22/591**– ఓపెన్ డ్రెయిన్స్‌లో 'పూడిక' తీసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**23/592**– నగరంలో ఎస్.వి.ల్యాంపులు, ట్యూబ్ లైట్లు డివిజన్‌లలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసేందు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**24/593**– స్వాతంత్ర్య స్వర్ణోత్సవ మందిరంలో స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలకు సంబంధించిన, చరిత్రకు సంబంధించిన సమాచారాన్ని వివిధ రూపాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

**25/594**– నగరంలో రెవిన్యూ విభాగం వారు కొలతలు తీస్తున్న వైనాన్ని సందర్భాన్ని సమాచారం నిమిత్తం కౌన్సిల్ ముందుంచాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ మహదేవు అప్పాజీ రావు, **38**వ వార్డు మరియు శ్రీ బుద్దా జగన్నాథం, **25**వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:–</u>

**26/595**– వృద్దాప్య, వితంతు, వికలాంగుల పింఛనులు పొందు వారు బాగా పేద వారు అయి వుండుట వలన వారి యొక్క మరణం సంభవించిన తరువాత వారి వారసులకు (కుటుంబ సభ్యులకు) పెన్షన్‌దారుని కర్మకాండల ఖర్చుల నిమిత్తము ఒక వెయ్యి రూపాయలు ఇచ్చే ఏర్పాటు, సాధ్యా సాధ్యాలను చర్చించి నిర్ణయము తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, **45**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–</u>

**27/596**– విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పలు నిర్మాణ పనులు కోర్టు వివాదాలలో నుండి కొన్ని సంవత్సరాల నుండి ఆగిపోయి ప్రజలకు ఇబ్బందిగాను కార్పొరేషన్‌కు వచ్చు ఆదాయం కోల్పోవుచున్నాము. ఉదాహరణకు **45**వ డివిజన్ మధురానగర్‌లోని గద్దె వెంకట్రామయ్య పార్కులోని కళ్యాణ మండపం మరియు గాంధీనగర్‌లోని నీలం సంజీవ రెడ్డి విగ్రహం వద్ద ఏలూరు కాలువ ఒడ్డున గల షాపింగ్ కాంప్లెక్స్‌లు ఇంకా పలు వివాదాలలో ఉన్న కేసులకు సంబంధించి కమీషనర్ గారి ద్వారా ప్రతివాదులతో సంప్రదింపులు జరిపి ఇరు వర్గాలకు ఆమోద యోగ్యంగా ఉండునట్లు నిర్ణయం తీసుకొనుటకు ప్రయత్నాలు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించటమైనది.

**28/597**– ఏలూరు రోడ్డు మాచవరం డౌన్ నుండి మధురానగర్ వెళ్ళే దారిలో రైవస్ కాలువ మీదనున్న బ్రిడ్జి దాటిన తర్వాత రైల్వే గేటు వరకు వున్న రోడ్డు గతుకుల మయంగా ఉండి వాహన చోదకులు పడి గాయాలు పాలగుచున్నారు. ప్రతి రోజు ఆ మార్గం గుండా వేలాది మంది ప్రజలు **45**వ డివిజన్‌లోకి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డు ప్రక్కన రైవస్ కాలువ ఒడ్డున ''రిటైనింగ్ వాల్'' కట్టి రోడ్డు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**29/598**– దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ నగరపాలక సంస్థ పరిధిలోని రైల్వే భవనముల మీద రావలసిన కోట్లాది రూపాయలు ఆస్తి పన్ను (సర్వీస్ ఛార్జీలు) మరియు ఖాళీ స్థలముల పన్ను రాబట్టుటకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుచున్నామని వారి నుండి ఎటువంటి సమాధానం రాలేదని ది.**5–2–07** కౌన్సిల్ సమావేశంలో **7**వ ప్రశ్నకు సమాధానముగా తెలియజేశారు.

సామాన్య ప్రజలకు ఒక అర్థ సంవత్సర పన్ను చెల్లించకపోతే చట్ట ప్రకారం జప్తు నోటీసులు మరియు వాటర్ మరియు డ్రైనేజి కనెక్షన్లు ఆపుతామని నోటీసులు ఇస్తున్నారు, అమలు జరుపుతున్నారు. క్వార్టర్స్‌లో నివశించు రైల్వే ఉద్యోగులకు ప్రతి నెలా వారి జీతముల నుండి **15%** ఇంటి అద్దె మినహాయిస్తున్నారు. కాని రైల్వేవారు ఇప్పటికి **52** అర్థ సంవత్సరముల నుండి ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించుచున్నారు. సదరు విషయంలో బకాయిల వసూళ్ళు చేయుటకు ఇది వరలో మేయరు గారు, కమీషనరు గారు రైల్వే వారితో పలు మీటింగ్‌లు జరిపి బకాయిల వసూళ్ళ విషయంలో ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తుంది. కావున త్వరలో రైల్వే వారితో మీటింగ్ జరిపి, కోట్లాది రూపాయల బకాయిలు వసూలుచేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించటమైనది.

**30/599-** 45వ డివిజన్ మధురానగర్‌లోని రైల్వే సొసైటీ కాలనీలోని వీధులను ది.1-03-2006 కౌన్సిల్‌లో ప్రతిపాదనలో రైల్వే సొసైటీ కాలనీలోని నాలుగు వీధులకు రైల్వే కాలనీ నెం.1, 2, 3 అండ్ 4 రోడ్లుగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించియున్నాను. ట్రాఫిక్ కమిటీ వారు ఆమోదం తెలిపారు. రైల్వే కాలనీ నెం.1,2,3, అండ్ 4 రోడ్లను రైల్వే సొసైటీ కాలనీ నెం.1, 2, 3 అండ్ 4 రోడ్లుగా మార్పు చెయ్యవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించటమైనది.

**31/600-** 45వ డివిజన్ మధురా నగర్‌లోని వి.వి.నరసరాజు రోడ్‌కు ఒక ప్రక్కనున్న ఏలూరు కాలువ ఒడ్డు సగానికి పైగా ఆక్రమణలకు గురి అయినది. ఆక్రమణలకు గురి కాని ఖాళీగా అపరిశుభ్రంగా వున్న ఏలూరు కాలువ కుడి గట్టు ప్రాంతాన్ని ఆక్రమణలు గురి కాకుండా పచ్చదనం, పరిశుభ్రత క్రింద గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**32/601-** 19వ డివిజన్ నందు ఎక్కువగా హాస్పిటల్స్, వ్యాపార సంస్థల నిలయంగా వుండి ఎప్పుడూ రద్దీగా ట్రాఫిక్ ఉంటుంది. డివిజన్‌లో ఈ క్రింది రోడ్లు పూర్తిగా పాడై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. స్కూల్ విద్యార్థులు రోడ్లు పాడైపోవుట వలన తీవ్ర ప్రమాదాలకు గురిఅవుచున్నారు. కావున వెంటనే సూర్యా రావుపేట, గోవిందరాజుల నాయుడు వీధి, నరసింహనాయుడు వీధి, యం.జె.నాయుడు హాస్పిటల్ నుండి డోర్నకల్ రోడ్డు వరకు ఉన్న రోడ్లు సి.సి. రోడ్లుగా నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**33/602-** 14వ డివిజన్‌లోని యస్.టి.పి. కృష్ణా నది ప్రక్కన వుండుట మూలముగా నగరములోని అనేక ప్రాంతాలలోని పంపింగ్ మెయిన్‌ల నుండి వచ్చే డ్రైయినేజీ నీరు శుద్ధచేసి వేస్ట్ వాటర్‌ను కృష్ణా నదిలో కలపడం జరుగుచున్నది. కృష్ణా నదిలో వున్న ఇసుక కారణముగా వేస్ట్ వాటర్ భూమిలోనికి త్వరగా ఇంకిపోయి పరిసరాలలో నివసించే ప్రజలకు త్రాగు నీరు కలుషితమయ్యే ప్రమాదం వుండుట వలన మరియు 14వ డివిజన్ నుంచి రోజుకు కొన్ని లక్షల గ్యాలన్ల నీరు 10 యం.జి.డి., నుండి మరియు నాగేంద్ర నగర్, కళా నగర్ బోర్ల నుండి కూడా విజయవాడ నగర ప్రజలకు నీరు అందించుట వలన త్రాగు నీరుకు డ్రైయినేజీ నీరుకు దూరం ఎక్కువ లేనందు వలన యస్.టి.పి., ద్వారా వెలువడే నీటిని పైపుల ద్వారా కృష్ణా నదిలోని మధ్య మట్టి దిబ్బలలోకి వెళ్ళే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**34/603-** కృష్ణలంకలో వున్న హిందూ స్మశాన వాటిక (స్వర్గపురి)లో అక్కడ లైట్లు లేక పోవుట వలన, అక్కడ తప్పనిసరి పరిస్థితులలో రాత్రి పూట చేసే అంత్య క్రియల కార్యక్రమాలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది. కావున అచ్చట వెంటనే హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**35/604-** 19వ డివిజన్ కొండ ప్రాంతము దగ్గరగా ఉండుట వలన ప్రస్తుత వేసవి కాలం మంచినీటి సమస్య ఎక్కువగా వున్నది. కావున వేసవి కాలం మంచినీటి సమస్య తీవ్రత వలన ఈ క్రింది ప్రాంతాలలో మంచినీటి హ్యాండ్ బోర్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది :

1) సీతారాంపురం ఇజ్జాడ వారి వీధిలో ఒక హ్యాండ్ బోరు వేయవలెను.
2) సీతారాంపురం పాపయ్య వీధిలో ఒక హ్యాండ్ బోరు వేయవలెను.
3) బ్రహ్మానంద రెడ్డి క్వారీలో 4, 5 అడ్డ రోడ్ల మధ్యలో ఒక హ్యాండ్ బోరు వేయవలెను.
4) సూర్యారావు పేట సూర్య నారాయణ రావు వీధిలో ఒక హ్యాండ్ బోర్ వేయవలెను.

<u>పబ్లిక్ ట్యాపులు :-</u>

1) బంకపల్లి వారి వీధిలో ఒక పబ్లిక్ ట్యాపు ఏర్పాటు చేయవలెను.
2) సీతారాంపురం పాపయ్య వీధిలో ఒక పబ్లిక్ ట్యాపు ఏర్పాటు చేయవలెను.

పై తెల్పిన హ్యాండ్ బోర్లు, పబ్లిక్ ట్యాపులు వేసవి కాలం అవసరంరీత్యా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**36/605-** **19**వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో ఉన భూగర్భ డ్రేనేజి పైపు లైన్లు గత **30** సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయబడినది. అవి పైపు లైన్లు చిన్నవిగా వుండి ప్రస్తుత జనాభా పెరుగుదలతోపాటు కనెక్షన్లు పెరిగి భూగర్భ డ్రేనేజీ విపరీతంగా పొంగి, రిపేర్లు తరచూ వచ్చి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే ఈ క్రింది రోడ్లలో పైపు లైన్లు పద్ద సైజులో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను:

**1)** సీతారాంపురం – రామనాథం వీధి, చలమల వారి వీధి.

**2)** సూర్యారావు పేట – చలసాని వెంకట కృష్ణయ్య వీధి, జడగం వారి వీధి

**3)** కస్తూరి భాయి పేట – దుర్గా ప్రసాద్ వీధి, కాజా ముసలయ్య వీధి

పై తెల్పిన ప్రాంతాలలో భూగర్భ డ్రేనేజి పైపు లైన్లు, పెద్ద సైజు పైపు లైన్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**37/606-** **19**వ డివిజన్‌లో ఈ క్రింది రోడ్లలో సైడు కాల్వల్లో సిల్టు పేరుకుపోయి వర్షా కాలం మురుగునీరు రోడ్లపై ప్రవహించి రోడ్లు పాడైపోవుచున్నవి. కావున ప్రస్తుత వేసవి కాలములో సైడు కాల్వల్లో సిల్టు పూర్తిగా తొలగించుటకు తగిన సిబ్బందిని నియమించి యుద్ధ ప్రాతిపదికన ఈ క్రింది వీధి రోడ్ల సైడు డ్రైయిన్ల నందు సిల్టు తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది :

**1)** బెల్లపు శోభనాద్రి రోడ్డు సైడు డ్రైయిన్లు

**2)** డోర్నకల్ రోడ్డు సైడు డ్రైయిన్లు

**3)** ఏలూరు రోడ్డు ఆంజనేయ స్వామి టెంపుల్ నుండి విశాలాంధ్ర టింబర్ డిపో వరకు

**4)** శ్రామిక విద్యాపీఠం నుండి బ్రహ్మానంద రెడ్డి నగర్ **4**వ అడ్డ రోడ్డు వరకు సైడు డ్రైయిన్లు

**5)** మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ మెయిన్ రోడ్డు సైడు డ్రైయిన్లు

**6)** సీతారాంపురం పాపయ్య వీధి సైడు డ్రైయిన్లు

పై తెల్పిన వీధి సైడు డ్రైయిన్ల నందు సిల్టును యుద్ధ ప్రాతిపదికన తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ కాశీనాధ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**38/607-** నగరంలో మంచినీటి రిజర్వాయర్‌ల నిర్వహణకు, వాటర్ వర్క్స్ సెక్షన్‌లో సిబ్బంది సంఖ్యను పెంచేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**39/608-** **23**వ డివిజన్‌లో రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు మంచినీటి బోర్లను రిపేరు చేయాల్సిందిగాను, డీ-ఫంక్ట్ అయిన బోర్ల స్థానే కొత్త బోర్లను వేయించేందుకు, ట్యాప్‌ల ద్వారా జరుగు పంపిణీ సందర్భంలో 'ప్రెషర్' మరియు సప్లయి సమయం పెంచేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, **59**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**40/609-** **59**వ డివిజన్‌లోని కండ్రిక మరియు ఎర్ర కట్ట ప్రాంతములోని బోర్లు డీ-ఫంక్ట్ అయినవి. నీరు చాలక ప్రజలు అనేక సమస్యలకు గురి అవుతున్నారు. వేసవి కాలం వస్తున్నరీత్యా కొత్త బోర్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, **14**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :-

**41/610-** విజయవాడ నగరానికి **10,000** పింఛన్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి డా॥ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు, వృద్ధుల, వికలాంగుల, వితంతువుల పింఛన్లు ఇచ్చే విషయములో లబ్దిదారుల ఎంపిక సక్రమముగా నిర్వహించే విధముగాను, విజయవాడ నగరపాలక సంస్థలో ఇంతకు ముందు నమోదు చేసుకొన్న వారిలో అర్హత గల వారికి ముందుగా ఇచ్చే విధంగాను మరియు విజయవాడ నగరంలో చాలా మంది వృద్ధులు, వికలాంగులు, కుష్టు రోగులు పింఛన్లు అంద క దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర జన సంచార ప్రదేశాలలో యాచక వృత్తిని జీవనాధారంగా చేసుకొని జీవించుట జరుగుచున్నందున విజయవాడ నగరములోని అర్హత గల యాచక వృద్ధులను, వికలాంగులను గుర్తించి వారికి ముందుగా ఇచ్చే విధముగాను మరియు చేనేత కార్మికులతోపాటు ఇతర కుల వృత్తుల ఆధారంగా జీవించే వృద్ధులకు

మరియు ప్రాణాంతకమైన వ్యాధిగ్రస్తులైన ఎయిడ్స్ పాజిటివ్ వున్న వారికి మరియు ఎయిడ్స్ వ్యాధితో మరణించిన భర్తల భార్యలకు మరియు దారిద్ర్య రేఖకు దిగువున వుండి ఇతర వ్యాధులైన క్యాన్సర్, కిడ్నీ వ్యాధుల భారిన పడిన వారికి కూడా పింఛన్లు ఇచ్చే విధంగా తగు సూచనలు విజయవాడ కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**42/611-** **37**వ డివిజన్ గొల్లపాలెం గట్టు ఈ క్రింది పేర్కొన్న ప్రాంతాలలో బోర్‌వెల్స్ వేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది :

1) ఆర్.సి.యం. స్కూలు వెనుక వీధిలో ఒక బోర్ వేయవలెను.
2) కె.లక్ష్మణ రావు యింటి వీధిలో ఒక బోరు వేయవలెను.
3) కన్నా జయలక్ష్మి యింటి వీధిలో ఒక బోరు వేయవలెను.
4) వాటర్ ట్యాంకు వీధిలో ఒక బోరు వేయవలెను.

పై పేర్కొన్న ప్రాంతాలలో వెంటనే బోర్లు ఏర్పాటు చేసి, వేసవిలో నీటి ఇబ్బందులు తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**43/612-** **14**వ డివిజన్‌లోని పోలీస్ కాలనీ (కోటి నగర్) కట్ట మొదలు నుంచి పాత ఆంజనేయ స్వామి వారి గుడి చివరన ఉన్న సులభా కాంప్లెక్స్ వరకు కట్ట వైపున ఉన్న కరెంటు పోల్స్ అడ్డ దిడ్డముగా ఉండి ఒరిగిపోయి పడిపోవుటకు సిద్ధముగా ఉన్నందున వాటిని తీసి మరలా తిన్నగా వేయవలసినదిగా కౌన్సిల్ ద్వారా ఎ.పి.ట్రాన్స్‌కో వారికి ఆదేశాలు పంపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**44/613-** **14**వ డివిజన్‌లోని చలపాటి సీతారామయ్య గారి వీధి మొదటిలో వారి కుమారులు శ్రీ చలపాటి వెంకటేశ్వర రావు గారు మరియు చలపాటి రవి గారు వారి తండ్రి గారి జ్ఞాపకార్థము ఆర్చిని నిర్మించదలచినందున అనుమతించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**45/614-** **59**వ డివిజన్‌లోని ఎన్.యస్.సి. బోస్ నగర్ నుండి కుందావారి కండ్రిక గ్రామమును కలుపుతున్న రోడ్డులో లైటింగ్ లేకపోవుట వలన పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రీత్యా ఈ రోడ్డు పొడవునా కరంటు స్థంభాలు, లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**46/615-** **59**వ డివిజన్‌లోని క్రింద తెలిపిన ప్రాంతాలలో పబ్లిక్ ట్యాప్‌లు లేక పోవుట వలన మంచినీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అందునా వేసవి కాలములో ఈ సమస్య మరింత ఎక్కువగా వుంటుంది. కనుక వెంటనే ఈ క్రింది పబ్లిక్ ట్యాపులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :

1) డోర్ నెం.**77-113-9** ప్రజాశక్తినగర్‌లో ఒక పబ్లిక్ ట్యాపు.
2) డోర్ నెం.**77-112-1** ప్రజాశక్తినగర్‌లో ఒక పబ్లిక్ ట్యాపు.
3) డోర్ నెం.**77-92-1** రాధానగర్‌లో ఒక పబ్లిక్ ట్యాపు.
4) ప్లాట్ నెం.**1213** ఎన్.యస్.సి. బోస్ నగర్‌లో ఒక పబ్లిక్ ట్యాపు.
5) ప్లాట్ నెం.**317** ఎన్.యస్.సి. బోస్ నగర్‌లో ఒక పబ్లిక్ ట్యాపు.

పై తెల్పిన పబ్లిక్ ట్యాపులు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**47/616-** **36**వ డివిజన్‌లో ఎక్కువ భాగం మురికివాడల ప్రాంతం నుండి యస్.సి., యస్.టి., బి.సి., పేద ప్రజలు నివసించుచున్నారు. అంతే కాకుండా మున్సిపల్ వర్కర్ల నివాస ప్రాంతం కూడా ఉన్నది. ఈ ప్రాంతంలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉన్నది. ప్రస్తుత వేసవి కాలంలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నది. కావున, మధిరా వారి వీధి, నారాయణ స్వామి వీధి, లక్ష్మయ్య వీధిలలో ఒక్కొక్క బోరింగ్ పంపు చొప్పున వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**48/617**– 36వ డివిజన్‌లో నారాయణ స్వామి వీధిలో 30 పేద కుటుంబాల వారికి మంచినీటి సమస్య ఎక్కువగా ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. ఇక్కడ ఉన్న వాటర్ పైపు లైను చిన్న సైజులో ఉండి తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున ఈ వీధి వాటర్ మెయిన్ పైపు లైను పెద్ద సైజులో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి మురపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**49/618**– 58వ డివిజన్ రాధానగర్‌లో మూడు ప్రాంతాలలో అనగా డోర్ నెం.77-70-1 వద్ద పార్కు, డోర్ నెం.77-72-9 వద్ద పార్కు, డోర్ నెం.77-120-9 వద్ద ఉన్న పార్కు స్థలాల్ని మెరకచేసి పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**50/619**– 58వ డివిజన్ పాత రాజీవ్ నగర్ ప్లాట్ నెం.40 వద్ద ఉన్న పార్కు స్థలం మెరకచేసి పార్కుగా అభివృద్ధి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**51/620**– విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చట్ట విరుద్ధంగా ఆస్తి పన్ను పేదలపై కనీస పన్ను పేరుతో 6 నెలలకు రూ.143/-లకు తక్కువ కాకుండా పన్ను విధిస్తున్న పద్ధతిని నిలిపివేసి, చట్ట ప్రకారం పన్ను విధించాలని, ఇప్పటికే కనీస పన్ను పేరుతో పెంచిన అసెస్మెంట్లకు చట్ట ప్రకారం పన్నులలో మార్పు చేయాలని ప్రతిపాదించడమైనది.

**52/621**– నగరంలో యస్.సి., యస్.టి., వర్గాలు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాలను నెల రోజులలోగా సర్వే జరిపి గుర్తించాలని, నిబంధనలకు అనుగుణంగా యస్.సి. వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో 15%, యస్.టి.వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో 7.5% నిధులు కేటాయించి అభివృద్ధిపరచుటకు తగు చర్యలు చేపట్టవలసిదిగా ప్రతిపాదించడమైనది.

**53/622**– భూముల రిజిస్ట్రేషన్ విలువలు ప్రభుత్వ పెంచుతున్న నేపథ్యంలో బిల్డింగ్ ప్లానులు మంజూరుచేసే సందర్భంలో వసూలు చేసే 'ఓపెన్ స్పేస్ కాస్ట్' విధింపులో మార్పులు చేయాలని, వంద చదరపు మీటర్ల లోపు స్థలాలకు పూర్తి మినహాయింపు యివ్వాలని, 101-300 చదరపు మీటర్ల లోపు ఉన్న స్థలాలకు 5% (భూమి విలువ) మాత్రమే వసూలు చేయాలని ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**54/623**– విజయవాడ నగరంలో తెల్ల కార్డున్న వారందరికీ ఆరోగ్య శ్రీ భీమా పథకం అమలు జరపాలని ప్రతిపాదించడమైనది.

**55/624**– విజయవాడ నగరంలో పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో మరియు మురికివాడలున్న ప్రాంతాలలో అవసరమైన అంగన్‌వాడీ సెంటర్లు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**56/625**– విజయవాడ నగరంలో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరుపుటకు, కనీస వేతనం చెల్లిస్తూ నాణ్యమైన సరుకుల సరఫరా, వంట గదుల నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

**57/626**– వేసవిలో బాటసారుల దాహాన్ని తీర్చేందుకై నగరములోని అన్ని డివిజన్ల ప్రధాన కూడలిలలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'చలి వేంద్రా' లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**58/627**– 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం పెన్మెత్స శేషం రాజు వీధికి డ్రైన్సను నిర్మించి, డబ్ల్యు.బి.యం. రోడ్డును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**59/628**– 53వ డివిజన్‌లో పాడైపోయిన హ్యాండ్ బోర్స్‌ను రిపేరు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**60/629-** 57వ డివిజన్‌లో పెట్రోల్ బంక్ ప్రక్క సందు (87వ బ్లాకు) నందు గల రోడ్డు ప్రక్కన రెండు కరెంటు స్తంభములు (కొత్తవి) వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**61/630-** 57వ డివిజన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య హై స్కూల్ నందు షుమారుగా 680 మంది వరకు పిల్లలు చదువుకొంటున్నారు. వారికి అదనపు తరగతి గదులు నిర్మాణం చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**62/631-** పెరిగిన సిమెంట్, ఇనుము తదితర భవన నిర్మాణ మెటీరియల్ రేట్లు విపరీతంగా పెరగడంతో వివిధ అభివృద్ధి పనులు కుంటుపడుచున్నవి. భవన నిర్మాణ వ్యయం పెరిగి సాధారణ, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుచున్నందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ధరలను అదుపు చేయడానికి తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**63/632-** నగరపాలక సంస్థలో ప్రజల యొక్క పూర్తి వివరాలు మరియు ప్రతి ఇంటి యొక్క అసెస్‌మెంట్ నెంబరు ద్వారా ఒక చిన్న పుస్తకాన్ని ఏర్పాటు చేసి అందులో ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు, ఇతర వివరాలు తెలియజేస్తూ ఏర్పాటు చేయాలని కోరుచున్నాము. దీని ద్వారా నగరంలోని అసెస్‌మెంట్‌లలోని పూర్తి వివరాలు తెలియడానికి వీలుపడుతుంది. దీని ద్వారా సెల్ఫ్ ఎసెస్‌మెంట్ చేసుకొని అధికారులకు తెలియచేయడానికి అవకాశం వుంటుంది. కావున, వివరాలు తెలియచేసే చిన్న పుస్తకాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>డిప్యూటీ మేయరు శ్రీమతి అన్నే ప్రసన్న; శ్రీ నూకల నాగేశ్వర రావు, 39వ వార్డు మెంబర్; విద్యా కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి టి.డి.వి.నాగలక్ష్మి; 20వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి అఫ్రీన్ సుల్తానా; 12వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ఎన్.సుబ్బరాజు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-</u>

**64/633-** విజయవాడ నగరములో ఉన్న మన కార్పొరేషన్ స్కూల్స్ నందు రాబోవు విద్యా సంవత్సరములో (షుమారు 100 స్కూల్స్‌కి) హై స్కూల్, యు.పి.స్కూల్ మరియు ఎలిమెంటరీ పాఠశాలల్లో బాల బాలికలు కూర్చొని వ్రాసుకొనుటకు బెంచీలు మరియు కుర్చీలు ప్రతి పాఠశాల నందు 100 బెంచీలు, కుర్చీలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**65/634-** నిబంధనలకు విరుద్ధంగా నగరంలో ఆస్తి పన్నులు సవరించే ప్రక్రియను, జోన్లు, సబ్-జోన్ల మార్పులను నిలుపుదల చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**66/635-** నగరపాలక సంస్థ కార్పొరేషన్ స్కూల్స్‌లో విద్యార్థులకు కోర్చొనుటకు బెంచీలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**67/636-** 54వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో డోర్ నెంబర్స్ మరియు బ్లాకు నెంబర్స్‌ను తెలియజేస్తూ ప్రతి సందులో మొదట్లో బోర్డ్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**68/637**– **54**వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో దోమల నివారణకు ప్రస్తుతం తీసుకొంటున్న చర్యల కంటే ఇంకా ఎక్కువ చర్యలు తీసుకొనవలసినదిగా, అనగా పైరత్నం కంప్రెషర్ పైపు పంపులతో స్ప్రే చేయాలి. కల్వర్టు క్రింద మరియు ఓపెన్ ప్రదేశములలో ఫాగింగ్ చేయాలి. ఖాళీ ప్రదేశములలో వున్న గుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలి. బీటెక్స్ మరియు యం.ఎల్.ఆయిల్ వారానికి **2** సార్లు ఉపయోగించాలని ప్రతిపాదిస్తున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్–అఫిషియో మెంబర్లకు.

నకలు:–స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో–ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (రెవిన్యూ) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

<u>ప్రతిపాదన</u>

నగరంలోని అజిత్ సింగ్ నగర్‌లో (డివిజన్ నెం.     ) కీ.శే. శ్రీమతి గుజ్జుల సరళా దేవి కళ్యాణ మండపం నగరపాలక సంస్థ నిర్మించింది. ది.                  న ప్రారంభించబడినది. ఆనాటి సి.పి.ఐ. రాజ్య సభ సభ్యులు శ్రీ దాసరి నాగభూషణ రావు గారు యీ నిర్మాణానికి తన యం.పి. నిధుల నుండి రూ.**5** లక్షలు యివ్వగా, జర్మన్ ప్రభుత్వం దాదాపు రూ.**10** లక్షల విరాళము యిచ్చి భవన నిర్మాణం పూర్తి కావటానికి విలువైన సహకారం అందించినందున నగరపాలక సంస్థ వారిరువురుకు కృతజ్ఞతా పూర్వక అభివందనలు అందజేస్తుంది.

~~ఈ~~ భవనం రెండంతస్తులు స్థానిక ప్రజల సామాజిక వయోజన విద్యా వృత్తి శిక్షణా వగైరా సాంస్కృతిక, సాహిత్య విద్యా విషయక – ముఖ్యంగా మహిళల బాలల అభ్యున్నతికి వినియోగించబడాలని దాతలు కోరినా, ప్రస్తుతం ఆ విధంగా వినియోగింపబడకపోవుటయేగాక, వ్యాపార, వాణిజ్య తదితర లాభదాయక ప్రయోజనాలకే వినియోగింపుకు పూనుకోవటం ఆక్షేపణీయం. ~~ఈ~~ విధానాన్ని పూర్తిగా విరమించి, దాతలు కోరిన విధంగా ఆ భవనం మొత్తం లక్షకు పైగా జనాభా గల ఆ ప్రాంత ప్రజా ప్రయోజనాలకే వినియోగింపబడాలని కౌన్సిల్ నిర్ణయిస్తుంది.

జర్మనీలోని ________________________________________ నగర మేయరు డాక్టర్ శ్రీ గుజ్జుల రవీంద్ర గారి అవిరామ కృషి ద్వారానే జర్మనీ నుండి యీ భూమి విరాళంగా లభించింది. వారి ఆర్థిక సహకారానికి కృతజ్ఞతా పూర్వకంగా భవనంలోని పై అంతస్థుకు ''భారత–జర్మనీ మైత్రీ ప్రాంగణం

గా నామకరణం చేయాలని నిర్ణయిస్తూ, ఈ నామకరణోత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీ గుజ్జుల రవీంద్ర గారిని ఆహ్వానించి సత్కరించాలని ప్రతిపాదన.

ఈ తీర్మానము కాపీలను 1) శ్రీ దాసరి నాగభూషణం గారు, ఎక్స్-ఎం.పి., (రాజ్య సభ), హైదరాబాద్

2) డాక్టర్ గుజ్జుల రవీంద్ర గారు, జర్మనీకి వ్రాయవలెను.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి స్థాయీ సంఘ సభ్యులచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

69/638 - కృష్ణలంక ప్రాంతంలో గల చలసాని నగర్ (రాణిగారితోట) యందు దశాబ్దం క్రిందట నగరపాలక సంస్థ మరియు విజయవాడ నగర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యములో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నందు ఉండే భాస్కర రావు పేట మురికివాడలోని ఆక్రమణదారులకు పునరావాసము కల్పించడం జరిగింది. వారికి చలసాని నగర్ (రాణి గారితోట) ప్రాంతములో అలాట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వారికి అలాట్‌మెంట్ ఇచ్చిన తరువాత అనేక ప్రయత్నముల తదుపరి ప్రభుత్వము వారి ఉత్తర్వుల నెం.579, తేది: 30-08-2001 నందు చ॥ గ॥ రూ.30/-లకు ఒరిజినల్ అలాట్‌మెంట్ వారికి పట్టాలిచ్చుటకు ఉత్తర్వులు జారీ చేయుట జరిగింది.

అయితే ఒరిజినల్ అలాట్‌మెంట్ వారి దగ్గర నుండి కొనుగోలు చేసిన వారికి వారి విషయములో న్యాయపరమైన మరియు పేదవారు కావడం వల్ల వారు చెల్లించగలిగే రేటును నిర్ణయం చేయకపోవుట వలన రిజిస్ట్రేషన్ కాక ప్రజలు ఇబ్బందులకు గురి అగుచున్నారు. కావున తదుపరి కొనుగోలుదారులకు చ॥ గ॥ రూ.50/-ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమును నిర్ణయించవలసినదిగా కోరుచూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

—:—

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

70/639- నగరములో ప్రస్తుతము ప్రధాన సమస్యలలో ట్రాఫిక్ సమస్య ఒకటి. నగరములోని ట్రాఫిక్ ఊహించని రీతిలో పెరుగుచున్నది. ప్రస్తుతము నగర ప్రజలు క్రింద పేర్కొనబడిన ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొనుచున్నారు.

1. కాలుష్యము
2. ప్రమాదములు
3. అధిక ప్రయాణ సమయము
4. ఇరుకైన ట్రాఫిక్ సమస్య
5. జంక్షన్స్ లో ట్రాఫిక్ సమస్యలు
6. పాదచారులకు భద్రత సమస్య

ఈ సమస్యలను పరిష్కరించుటకును, నగరమునందు రహదారులను క్రమబద్ధీకరించుటకు గాను కన్సల్టింగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్, న్యూఢిల్లీ వారికి అప్పగించటమైనది. వారు నగరములోని ట్రాఫిక్ ను, రహదారుల పరిస్థితులను, వాహనముల యొక్క సాంద్రతను, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు మొదలగు అంశాలకు సంబంధించిన సర్వేలను చేపట్టి విశ్లేషణ చేసినారు. వారి విశ్లేషణ నందు నగరములోని ప్రధాన రహదారులను, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును సామర్థ్యము పెంచవలసినదిగా సూచన చేసినారు. ప్రస్తుతము నగరమునకు 2.00 లక్షల వాహనములు రాకపోకలు జరుపుచుండగా ప్రస్తుతమున్న సిటిబస్‌లు షుమారు 3,50,000 మంది ప్రయాణికుల యొక్క అవసరములను తీర్చువిధముగా లేవు. తక్కువ సామర్థ్యముకలిగిన బస్సులు, పాత ఇంజనులతో కూడిన బస్సులు, పాడైపోయిన రోడ్లు, సరైన సిగ్నలింగ్ విధానము లేకపోవుట, భద్రతా ఏర్పాట్లు లేకపోవుట మొదలగు అంశములు సిటిబస్సు సామర్థ్యమును తగ్గించుచున్నవి. ఈ విషయమై సిటిబస్సుల సామర్థ్యము పెంచుటకు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ప్రోత్సహించుటకు నగరములో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించుటకు ట్రాఫిక్ ద్వారా కలుగు కాలుష్యమును తగ్గించుటకు, ప్రమాదములను తగ్గించుటకు, రహదారులందు భద్రతను పెంచుటకు బస్సు రాపిడ్ ట్రాన్సిట్ సిస్టంను సూచించినారు. ఈ సిస్టమునందు ప్రత్యేకముగా బస్సులను నడుపుటకు రహదారియందు ఒక మార్గమును కేటాయించినారు. ఈ ప్రత్యేకమైన మార్గములయందు ఏ ఇతర వాహనములు అనుమతించబడవు. అందువలన బస్సులు మరింతవేగవంతముగా నడచుటకు అవకాశమేగాక ప్రమాదములు జరుగు అవకాశముండదు.

దీనికి సంబంధించి ఆరు (6) కారిడార్‌లను ఫేజ్-1 నందు గుర్తించటము జరిగినది. ఆ 6 కారిడార్‌లు

1) **గ్రీన్ కారిడార్** :- సిటిపోలీస్ కంట్రోల్ రూం - గూడ్స్ షెడ్ - రైల్వే స్టేషన్ - సి.కె.రెడ్డి రోడ్డు - సత్యనారాయణపురం రైల్వేట్రాక్ రోడ్డు - పడవలరేవు జంక్షన్ - రామవరప్పాడు రింగు - రమేష్ హస్పటల్ జంక్షన్ - బెంజిసర్కిల్ - బందరు రోడ్డు - సిటిపోలీస్ కంట్రోల్ రూం (15.5 కిలోమీటర్లు)

2) **బ్లూ కారిడార్ :-** సిటి బస్‌స్టేషన్ - గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు - గాంధినగర్ జంక్షన్- జి.యస్.రాజు రోడ్డు - గవర్నమెంటు ప్రెస్ - ఫ్లైఓవర్ - నున్న రోడ్డు - నున్న జంక్షన్ (12.0 కిలోమీటర్లు)

3) **రెడ్ కారిడార్:-** ఓల్డ్ బస్టాండు - చుట్టుగుంట సెంటర్ - పడవలరేవు జంక్షన్ (4.6 కిలోమీటర్లు)

4) **ఆరంజ్ కారిడార్:-** బెంజి సర్కిల్ - పటమట సెంటర్ - ఆటోనగర్ గేటు - కామయ్య తోపు - కానూరు జంక్షన్ (4.5 కిలోమీటర్లు)

5) **బ్రౌన్ కారిడార్:-** సిటి బస్‌స్టేషన్ - లో బ్రిడ్జి - కెనాల్ రోడ్డు - వి.యం.సి ఆఫీసు - రాజీవ్ గాంధీ పార్కు - 5వ టౌన్ పోలీస్ స్టేషన్ - సిటి బస్‌స్టేషన్ (2.62 కిలోమీటర్లు)

6) **పసుపు కారిడార్:-** ఓల్డ్ బస్టాండు, ప్రకాశం రోడ్డు - ఎ.ఎస్.రామారావు రోడ్డు - జమ్మిచెట్టు సెంటర్ - సిదార్థాకాలేజి - సున్నపు బట్టీలు సెంటర్ - రమేష్ హాస్పటల్ రోడ్డు - గురునానక్ కాలనీ రొడ్డు - ఆటోనగర్ 100 అడుగుల రోడ్డు (6.15 కిలోమీటర్లు)

పైన పేర్కొనబడిన 6 కారిడార్లలో మొదటి కారిడార్ అనగా గ్రీన్ కారిడార్ నగరములోని ప్రధాన జంక్షన్లను మరియు పారిశ్రామిక వాణిజ్య సముదాయములకు అనుసంధానమై యున్నది మరియు ఈ కారిడార్ నందు కొత్తగా తీసివేసిన రైల్వేట్రాక్ రోడ్డు కూడా ఉన్నది. అందువలన ఈ కారిడార్ ను ప్రయోగాత్మకంగా చేపట్టుటకు సానుకులముగావున్నది. కనుక ఈ గ్రీన్ కారిడార్ ను ప్రయోగాత్మకంగా చేపట్టుటకు D.P.R. ను రూ. 152.64 కోట్లకు తయారు చేయుట జరిగినది. మొత్తము 6 కారిడార్ లకు రోడ్లను వేయుటకు రోడ్డు మౌళిక సదుపాయములను అభివృద్ధి చేయుటకు బ్రిడ్జిలు నిర్మించుటకు, బస్ టెర్మినల్ ను కట్టుటకు రూ. 405.00 కోట్లతో ప్రాజెక్ట్ రిపోర్టును అడ్మినిస్ట్రేటివ్ స్టాప్ కాలెజ్ అఫ్ ఇండియా వారు తయారు చేయుట జరిగినది.

6 కారిడార్లనందు బస్ రాపిడ్ ట్రాన్సిట్ పధకమును అమలుచేయుటకు రూ. 405.00 కోట్లతో తయారుచేయబడిన ప్రాజెక్ట్ రిపోర్టును కౌన్సిల్ వారి అమోదము తెలిపి రాష్ట్రప్రభుత్వమునకు సమర్పించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

గ్రీన్ కారిడార్ ను రూ.152.64 కోట్లతో తయారుచేయబడిన ప్రాజెక్ట్ రిపోర్టును ప్రయోగాత్మకముగా మొదటి దశలో అమలుచేయుటకు కౌన్సిల్ వారి అమోదము తెలిపి రాష్ట్రప్రభుత్వమునకు సమర్పించుటకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E9-22848/2007).

71/640

~~72/641~~- జాయింట్ కలెక్టర్, కృష్ణా జిల్లా వారి ఆదేశముల ప్రకారము మండల రెవిన్యూ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్, మార్కెటింగ్ శాఖ సంయుక్తముగా సింగ్ నగర్ ఏరియాలో రైతు బజారు ఏర్పాటు చేయుట గురించి స్థలమును తనిఖీ చేసి గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపము నందు ఉత్తరము వైపున గల ఖాళీ స్థలమును ఎంపికచేసి అందు రైతు బజారు ఏర్పాటు చేయుటకు నగరపాలక సంస్థ సమ్మతి కోరియున్నారు.

అందుపై సదరు ప్రతిపాదిత స్థలమును తనిఖీ చేయడమైనది. స్థలము గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపమునకు ఆనుకొని ఉత్తరము వైపున మూడు రోడ్ల కూడలిలో షుమారు 650 చ.గ.లు విస్తీర్ణము కలిగియున్నది. సింగ్ నగర్ ఏరియా వాసులకు అందుబాటులో ట్రాఫిక్‌కు అంతరాయము కలుగకుండా ఐడియల్ లొకేషనులో యున్న సదరు స్థలములో రైతు బజారు ఏర్పాటు చేయుటకు వీలుగా యున్నది. మరియు భవిష్యత్తులో అదనముగా స్థలము అవసరమున్న యెడల గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపములోని స్థలము కూడా తీసుకొని రైతు బజారు అభివృద్ధి చేయుటకు అవకాశము కలదు. కావున ప్రస్తుతము 650 చ.గ.స్థలములో రైతు బజారు ఏర్పాటు చేయుటకు సంబంధిత శాఖ వారికి ఈ స్థలము రైతు బజారు ఏర్పాటు చేయటకు ఇచ్చే విషయమై కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఉంచడమైనది.
(ఆర్.సి.జి1-22585/2007).

72/641

~~642~~- విజయవాడ నగరములో పార్కులను అభివృద్ధి చేయుటకు మరియు నామకరణము చేయుటకుగాను ఈ క్రింద తెలిపిన విధముగా కంట్రిబ్యూషన్‌లను నగరపాలక సంస్థ ఫండ్స్‌కు జమ చేయబడినట్లుగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టీకల్చర్ వారు తెలిపియున్నారు.

| వ. నెం. | ఫైలు నెం. | నామకరణము చేయవలసిన పార్కు పేరు | కంట్రిబూషన్ రూ. | కంట్రిబ్యూషన్ చేసిన వారి పేరు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | ఆర్.సి.హెచ్.1 21922/06. | సిరిపురపు కృష్ణా రావు వి.యం.సి. పార్కు కమిటీ | 50,000/- | శ్రీ ఎన్. ప్రసాద్ |
| 2. | ఆర్.సి.హెచ్.1 38226/05 | శ్రీ యలమంచిలి కుటుంబయ్య మరియు రామానుజమ్మ వి.యం.సి. పార్కు కమిటీ | 75,000/- | శ్రీ వై. రాధాకృష్ణ మూర్తి |
| 3. | ఆర్.సి.హెచ్.1 54320/05 | శ్రీ వేములపల్లి వెంకటేశ్వర రావు మరియు శ్రీమతి కమలాదేవి వి.యం.సి. పార్కు కమిటీ | 50,000/- | శ్రీమతి వేములపల్లి స్రవంతి |
| 4. | ఆర్.సి.హెచ్.1 54317/05 | శ్రీ దండమూడి వెంకట రత్నం మరియు సుశీల వి.యం.సి. పార్కు కమిటీ | 50,000/- | శ్రీమతి దండమూడి వెంకటరత్నం |
| 5. | ఆర్.సి.హెచ్.1 38229/05 | శ్రీ మరియు శ్రీమతి లక్ష్మీపతి అప్పారావు మరియు సరోజిని వి.యం.సి. పార్కు కమిటీ | 50,000/- | శ్రీ ఎల్.శేష శ్రీనివాస్ |
| 6. | ఆర్.సి.హెచ్.1 54943/06 | శ్రీ అక్కినేని పూర్ణచంద్ర రావు, వి.యం.సి. ఉద్యానవనము | 1,00,000 | శ్రీ అక్కినేని కృష్ణకుమార్ |
| 7. | ఆర్.సి.హెచ్.1 26567/06 | ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వి.యం.సి. పార్కు కమిటీ | కాంపౌండ్ వాల్ మొత్తము వారే కట్టు కొనినారు. | ఎ.పి.ఐ.ఐ.సి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ |
| 8. | ఆర్.సి.హెచ్.1 34150/05 | వీరపనేని పుష్పావతి మరియు బాలకోటయ్య, వి.యం.సి. మహిళా పార్కు | 65,000/- | శ్రీ వి.వి. రామారావు ఎక్స్-అఫీషియో మెంబర్ |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 9. | ఆర్.సి.హెచ్.1 1602/07 | గుమ్మడి శ్రీనివాస చక్రవర్తి, మునిసిపల్ కార్పొరేషన్ చిల్డ్రన్స్ ప్లే పార్కు. | 50,000/- | శ్రీ గుమ్మడి సత్యనారాయణ |
| 10 | ఆర్.సి.హెచ్.1 12793/06 | దాసరి లింగయ్య, వి.యం.సి. ఉద్యానవనం | 2,05,000 | శ్రీ డి.వి.వి. సాంబశివ రావు |
| 11 | ఆర్.సి.హెచ్.1 16344/07 | శ్రీ కాట్రగడ్డ మధుసూధన రావు, వి.యం.సి. చిల్డ్రన్స్ ప్లే పార్కు | 2,05,000 | శ్రీ కాట్రగడ్డ భగత్ సింగ్ |
| 12 | ఆర్.సి.హెచ్.1 20887/07 | ధూళిపాళ వెంకట సుబ్బయ్య మరియు ధూళిపాళ సీతారామమ్మ మెమోరియల్ వి.యం.సి. పార్కు. | 50,000 | శ్రీ డి.వి. సత్యనారాయణ |

కనుక పై సూచించిన పట్టిక ప్రకారము పార్కులకు కాలము నెం.3లో చూపిన విధముగా నామకరణము చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.హెచ్1-56364/05).

73/642

~~74/643~~-ది.05-01-2007 తేది గల సి.ఆర్. నెం.455 తీర్మానము ప్రకారము జిల్లా / మండల పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న 50 మంది టీచర్లు మన కార్పొరేషన్‌కు బదిలీ కోరుతూ పెట్టుకున్న దరఖాస్తుల విషయములో నిర్ణయం కొరకు విద్యా కమిటీకి పంపడమైనది.

ది.27-02-2007 నందు విద్యా కమిటీ వారు పోస్టుల ఖాళీలు మొదలగునవి క్షుణ్ణంగా చర్చించి, వారి తీర్మానము నెం.3 నందు సదరు పట్టిక దాఖలా దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా తీర్మానముచేసి, కౌన్సిల్ వారికి సిఫార్సు చేసియున్నారు. సదరు తీర్మానము చదవడమైనది.

సదరు 50 మంది టీచర్లు (జత పర్చబడిన పట్టిక దాఖలా) బదిలీ దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సు చేయుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె3-35968/2003).

74/643

~~75/644~~-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోనున్న ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథారిటి (IALA) వారు ఆటోనగర్‌కు మంచినీటి సరఫరా చేయవలసినదిగా నగరపాలక సంస్థను కోరియున్నారు. IALA వారికి రోజుకు 1.85 మిలియన్ గ్యాలన్ల నీటిని సరఫరా చేయవలసియున్నది. ఈ నీటిని రామలింగేశ్వర నగర్‌లోని 10 MGD స్కీమ్ ద్వారా సరఫరా చేయవచ్చును. ఈ నీటిని ఇండస్ట్రీయల్ టారిఫ్ క్రింద సరఫరా చేయవలసియున్నది. ఈ నగరపాలక సంస్థ ద్వారా ఇంతవరకు ఇండస్ట్రీయల్ సరఫరా క్రింద మంచినీటిని సరఫరా చేయలేదు. అందువలన ఇండస్ట్రీయల్ టారిఫ్‌ను ఆమోదించవలసియున్నది.

ప్రస్తుతం విశాఖపట్నం నగరపాలక సంస్థ వారు ఈ క్రింద తెలుపబడిన విధముగా ఇండస్ట్రీయల్ టారిఫ్‌ను అమలు చేయుచున్నారు.

| క్రమ సంఖ్య | పరిమాణము | టారిఫ్ |
|---|---|---|
| 1 | **విశాఖపట్నం నగర పరిధిలో**<br>a. అగ్రిమెంట్ పరిమాణము వరకు | <br>రూ.25/- కి.లీ. మరియు అడ్వాన్సు క్రింద 183 రోజుల ఛార్జీలు |
| 2 | b. అగ్రిమెంట్ పరిమాణము మించినచో | రూ.50/- కి.లీ. మరియు అడ్వాన్సు క్రింద 183 రోజుల ఛార్జీలు |
| 3 | **గాజువాక నగర పరిధిలో** | రూ.35/- కి.లీ. మరియు డిపాజిట్ క్రింద రూ.20,000 నుండి రూ.80,000ల వరకు |

కావున, విజయవాడ నగరపాలక సంస్థలో IALA వారికి మంచి నీటిని ఇండస్ట్రీయల్ టారిఫ్ క్రింద రూ 35 కి.లీ. చొప్పున సరఫరా చేయుటకు మరియు డొనేషన్ క్రింద రూ.2.00 లక్షలు వసూలు చేయు ప్రతిపాదన కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి .సి౩/14116/97) .

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

దీ.23-03-2007 శుక్రవారము ఉదయము గం.10.30ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

51వ డివిజన్ కార్పొరేటర్ గారైన శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి గారి సెలవు దరఖాస్తును ఆమోదించినట్లు సభాధ్యక్షుల వారు తెలియజేసినారు.

* * *

<u>సంతాప తీర్మానము:</u> శాసన సభ మాజీ స్పీకర్, న్యాయవాది, మానవతావాది అయిన జి.నారాయణరావు గారు ది.19-03-07న అనారోగ్యముతో మృతి చెందినారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ తీర్మానించడమైనది.

:: 2 ::

1/570 ధృవపరచడమైనది

2/571 ప్రశ్నలు - జవాబులు

3/572 వాయిదా వేయడమైనది

4/573 రికార్డు చేయుచూ ఈ విధమైన ప్రతిపాదనలను స్థాయీ సంఘము నందు కానీ కౌన్సిల్ నందు కానీ ముందుగా అనుమతి పొందవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది

5/574 రాజీవ్‌నగర్‌లో మెటర్నటి హాస్పిటల్ ఎదురుగా గల 50 సెంట్ల స్థలమును రీజనల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ (ఆయుర్వేదిక్) వారికి ఉచితముగా ఇచ్చుటకు నిర్ణయిస్తూ సదరు భవనములకు విజయవాడ నగరపాలక సంస్థ పేరును కూడా పొందుపర్చవలసినదిగా తీర్మానించడమైనది.

6/575 NTR కాలనీలో వెల్ఫేర్ కమిటీ వారికి ఎల్.పి.నెం.66/79 మరియు 298/80 లలో గల 1272 చ.గజముల స్థలములో లైబ్రరీ రూము, పార్కు ఏర్పాటు చేయుటకు నియమ నిబంధనలకు లోబడి కేటాయించుటకు తీర్మానించడమైనది.

7/576 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

8/577 వాయిదా వేయడమైనది

9/578 నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలములలో అనేక సంవత్సరముల నుండి నివాసము ఉంటున్న ప్రదేశాలను గుర్తించి, పక్కా గృహాలు నిర్మించుటకు అవకాశము వున్న వాటిని పరిశీలించి కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

10/579 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

11/580 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

12/581 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

13/582 పరిశీలన నిమిత్తము వాయిదా వేయడమైనది

14/583 to 16/585 అమలు పరచుటకు ఆమోదించుచూ తీర్మానించడమైనది

17/586 ప్రతిపాదన ఆమోదించడమైనది

18/587 ఆమోదించుచూ తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా, అవసరమైన యెడల రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపవలసినదిగా నిర్ణయిస్తూ, నగరంలో సీలింగ్ భూములలో సొసైటీలుగా ఏర్పడి ఇళ్లు నిర్మించుకొని వున్న వారి నుండి ఫీజు వసూలు చేసిన ఇళ్లకు కూడా రిజిస్ట్రేషన్ చేయాలని తీర్మానించడమైనది.

19/588 నగర సమగ్రాభివృద్ధి కమిటీకి రిఫర్ చేయడమైనది
పై అం శము నందు C.P.I(M) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు

20/589 ప్రతిపాదన ఆమోదించడమైనది

21/590 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

22/591 కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

23/592 లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది.



24/593 ప్రతిపాదన ఆమోదించడమైనది.

25/594 నగర సమగ్రాభివృద్ధి కమిటీకి రిఫర్ చేయడమైనది.
పై అం శము నందు C.P.I సభ్యులు మరియు స్వతంత్ర అభ్యర్థులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు

26/595 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

27/596 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

28/597 రోడ్డు గతుకులు లేకుండా తగు చర్యలు వెంటనే తీసుకోవలసినదిగాను మరియు " రిటైనింగ్ వాల్ " నిర్మాణం నిమిత్తం ఆఫీసు వారి రిమార్కులతో కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

29/598 స్థాయీ సంఘ సమావేశమునకు రిఫర్ చేయడమైనది

30/599 ప్రతిపాదన ఆమోదించడమైనది

31/600 ప్రతిపాదన ఆమోదించడమైనది.

32/601 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

33/602 త్రాగు నీరు కలుషిత ప్రమాదం నుండి రక్షించుటకు కమీషనర్ గారిని వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

34/603 వెలుతురు లేని కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు సదరు స్వర్గపురి ప్రాంతమును పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

35/604, 39/608, 40/609, 42/611, 46/615 & 47/616 } రానున్న వేసవి కాలం మంచినీటి సమస్య తీవ్రతను దృష్టినందుంచుకొని నగరంలో అవసరమైనచోట పరిశీలించి కమీషనర్‌గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

36/605 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

37/606 ప్రతిపాదన ఆమోదించడమైనది.

38/607 ప్రతిపాదన ఆమోదించడమైనది

41/610 ప్రతిపాదన ఆమోదించడమైనది

43/612 ప్రతిపాదన ఆమోదించడమైనది

44/613 ట్రాఫిక్ కమిటీకి రిఫర్ చేయడమైనది

45/614 లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది

48/617 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

49/618 ప్రతిపాదన ఆమోదించడమైనది

50/619 ప్రతిపాదన ఆమోదించడమైనది

51/620 నగర సమగ్రాభివృద్ధి కమిటీకి రిఫర్ చేయడమైనది.

పై అం శము నందు C.P.I సభ్యులు మరియు స్వతంత్ర ఆభ్యర్థులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు



52/621 ప్రతిపాదన ఆమోదించడమైనది

53/622 చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

54/623 సదరు ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

55/624 సదరు ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది

56/625 ప్రతిపాదన ఆమోదించడమైనది

57/626 స్వచ్ఛంధ సంస్థలు చలివేంద్రము ఏర్పాటు చేయుటకు నగరపాలక సంస్థ చేయూత ఇవ్వవలసినదిగాను, చలివేంద్రంలు ఏర్పాటు చేసుకొనేవారికి విరివిగా పర్మిషన్స్ ఇచ్చుచూ వీరికి మంచినీరు ఉచితంగా సరఫరా చేయవలసినదిగా తీర్మానించడమైనది.

58/627 ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

59/628 ప్రతిపాదన ఆమోదించడమైనది

60/629 ప్రతిపాదన ఆమోదించడమైనది

61/630 ప్రతిపాదన ఆమోదించడమైనది

62/631 ప్రతిపాదన ఆమోదించడమైనది

63/632 ప్రజా ఫిర్యాదుల కమిటీకి రిఫర్ చేయడమైనది

64/633 ప్రతిపాదన ఆమోదించడమైనది

65/634 ప్రతిపాదన ఆమోదించడమైనది

పై అం శము నందు C.P.I సభ్యులు మరియు స్వతంత్ర ఆభ్యర్థులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు

66/635 ప్రతిపాదన ఆమోదించడమైనది

67/636 ప్రతిపాదన ఆమోదించడమైనది

68/637 ప్రతిపాదన ఆమోదించడమైనది

69/638 ఆమోదించడమైనది

70/639 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

పై అం శము నందు C.P.I(M) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు

71/640 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

72/641 ట్రాఫిక్ మరియు స్పోర్ట్స్ కమిటీకి రిఫర్ చేయడమైనది

73/642 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

74/643 ఆఫీసు సూచన ఆమోదించడమైనది

సభాధ్యక్షుల వారు సభను రాత్రి గం.7.45 ని.లకు సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ. అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

మేయరు మరియు సభాధ్యక్షులు.